# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించండి

- కేంద్రాల వద్ద టార్పాలిన్ తప్పనిసరి
- మండలాల్లో అధికారులు సంయుక్త తనిఖీలు చేయండి
- రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా



చిగురుమామిడి/ఏప్రిల్ 22; (అక్షరం న్యూస్ )

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం చిగురుమామిడి మండలం పీచుపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగరావు, డీఎం రజనీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా

కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ఎటువంటి నష్టమూ వాటిల్లకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో తూకం, తేమయంత్రాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులకు గురైతే వెంటనే మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత మేర ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



మెడికల్ కిట్లు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఏఎన్ఎం సేవలు అందుబాటులో ఉండాలని అన్నారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా ధాన్యం కొనుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తూ ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు అదేవిధంగా సన్నద్ధం కావాలని సూచించారు. మండలాల వారీగా ధాన్యం కొనుగోళ్లను మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని, కొనుగోళ్ల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో కొనుగోలు పూర్తయిన ధాన్యం త్వరితగతిన మిల్లింగ్ కోసం వెళ్లేలా చూడాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా ధాన్యం కుప్పలు, రికార్డులు పరిశీలించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు. యంత్రంతో ధాన్యంలోని తేమశాతం పరిశీలించారు.

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని డీసీఎస్వోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,తహసిల్దార్లు రమేష్, ఎంపిడివో విజయ్ కుమార్, వ్యవసాయ అధికారులు పూర్ణ చందర్, అయా గ్రామల సర్పంచ్ లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చిగురుమామిడి ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామంలో సర్పంచ్ చింతపుల నరేందర్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని , దళారులను నమ్మి మోసపోవద్దని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగే పరశురాములు, వార్డు సభ్యులు ఉమ్మర్, కిరణ్, తిరుపతి, పూజా, బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే సురేష్, విష్ణు మా చారి, వివో అధ్యక్షురాలు, సీసీ,సిఏలు శోభ, లావణ్య, మాజీ వార్డు సభ్యురాలు బందెల మల్లవ్వ, గట్టు ఎల్లయ్య, బింగి స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ



చిగురుమామిడి /ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో హరి హర హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్26 వ తేదీన సాయంత్రం 5 :00గం,,లకు ఇందుర్తి హై స్కూల్ చౌరస్తాలో నిర్వహించబోయే హిందూ సమ్మేళనం కార్యక్రమం వాల్ పోస్టర్ ను బుధవారం ఇందుర్తి గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు భీమర లక్ష్మణ్ కోశాధికారి అచ్చ రవీందర్ సభ్యులు పోలోజు సంతోష్ గర్ధాసు సతీష్ ఇందుర్తి గ్రామ వార్డు సభ్యులు నడిగొట్టు కిరణ్ అందె పర్శరములు అందె బాబు అందె తిరుపతి అందె సురేష్ గట్టు ఎల్లయ్య చెల్పూరి విష్ణుమాచారి బరిగేలా మోహన్ బుర్కి రాజయ్య సోన్నాయిల శ్రీకాంత్ బర్కి సంతోష్ బల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.